మహిళ లను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి , మహిళలు

మైలార్‌దేవ్‌పల్లి/మణికొండ, మార్చి 8: సృష్టికి మూలం స్త్రీ అని ఆమె అమ్మగా, ఆలిగా, సోదరిగా, స్నేహితురాలిగా ఇలా ఎన్నో బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్న గొప్ప మహిళా మహరాణులని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని మైలార్‌దేవ్‌పల్లిలో మహిళలతో కలిసి కేక్‌కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.

• మైలార్‌దేవ్‌పల్లిలో....

మహిళలు తమ ప్రతిభ, నైపుణ్యాలతో దేశంలోని అన్ని రంగాల్లో రాణించడం శుభపరిణామం అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ మహిళలతో కలిసి కేక్‌కట్ చేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయంతి, అంజమ్మ, లక్ష్మి, సుధ, ధనలక్ష్మి, అనురాధ, పూజ తదితరులున్నారు.

• మహిళలు లేని చోట అంధకారమే

బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పి కార్తీక్‌రెడ్డి

మణికొండ: సమాజంలోని ప్రతి కుటుంబానికి మహిళ వెలుగునిచ్చే జ్యోతి అని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు రూపా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో కలిసి కేక్ కట్ చేసి సంబురాలను జరుపుకున్నారు. అనంతరం కార్తీక్‌రెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఇప్పటికీ ఎప్పటికీ మహిళ వెలుగునిచ్చే జ్యోతి అని, మహిళలేని చోట అంధకారమే దర్శనమిస్తోందని ఆయన అన్నారు. మహిళలను సంపూర్ణంగా గౌరవించుకునే దేశం మనదని అలాంటి దేశంలో మహిళగా పుట్టడం నిజంగా వారి పూర్వజన్మ సుకృతమన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మణికొండలో ఇంత పెద్ద స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం నిజంగా సంతోషంగా ఉందన్నారు. అనంతరం మహిళలు ఆటపాటలతో పాటు ఫ్యాషన్ షో, సాంస్కృతిక సంప్రదాయ కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ, నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కే విష్ణువర్ధన్ రెడ్డి, పార్టీ నాయకులు గుట్ట మీద నరేందర్, మాల్యాద్రి నాయుడు, మల్లేష్, విట్టల్, మహిళా నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

• సృష్టికి మూలం స్త్రీ

వెంగళరావునగర్: సృష్టికి మూలం స్త్రీ అని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి డాక్టర్ పి.వి రవిశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం రవిశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో వెంగళరావునగర్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్షా తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ పి.రాధారెడ్డి ముఖ్య అతిథి గా హాజరై కేక్ కట్ చేశారు.

• మెపా ఆధ్వర్యంలో

ఖైరతాబాద్ : ముదిరాజ్ ఎంప్లాయీస్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మేపా) ఆధ్వర్యంలో సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. మెపా రాష్ట్ర కార్యదర్శి దాసరి శాంతికుమారి, సభ్యులు రేణుక, జ్యోతి తదితరులను ఘనంగా సత్కరించారు. అనంతరం రాజు వురా...మా రాజువురా పాటల సీడీ, మెపా నూతన సంవత్సర క్యాలెండర్లను సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్ల పల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ బోయిన్పల్లి జగన్మోహన్ ముదిరాజ్‌తో కలిసి ఆవిష్కరించారు.

• యూసుఫ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో

జూబ్లీహిల్స్ : యూసుఫ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం మహిళా టీచర్ లను శాలువవాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పరమేశ్వరమ్మ తో పాటు పాఠశాలలో 28 మంది మహిళా ఉపాధ్యాయులను సన్మా నించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి బి. నరసింహ, ఉపాధ్యాయులు హన్మంత రావు, శ్రీనివాసన్, నాగరాజు, ప్రభాకర్, విశ్వేశ్వరరావు, రాంబాబు, అబ్దుల్ బారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

• అతివలకు ఆకాశమే హద్దు

వెంగళరావునగర్: అకాశమే హద్దుగా అతివలు ఎదిగి విజయ శిఖరాలకు చేరుతున్నారని వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య అన్నారు. సిద్దార్థనగర్ కమ్యూనిటీ హాల్లో అంతర్జాతీయ మహిళా వేడుకలు ఘనంగా జరిగాయి. మగవారికి ధీటుగా మహిళలు రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ జకియా సుల్తానా, యూపీహెచ్‌సీ. రమారాణి, భవానీ, ఆయేషా, అంగన్‌వాడీ టీచర్లు, జీహెచ్ఎంసీ మహిళా పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

• బోరబండలో..

ఎర్రగడ్డ: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బోరబండ డివిజన్ స్వరాజ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక రాక్స్ టౌన్ పాఠశాల వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు విజయకుమార్ విచ్చేశారు. విద్యార్థుల తల్లులను సన్మానించి కానుకలను అందజేశారు. స్కూల్ హెచ్ ఎం పాఖ్యావతి, జోసెఫ్, నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

• జవాన్ల ఆధ్వర్యంలో..

బండ్లగూడ: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మహిళా పారిశుద్ధ్య కార్మికులకు జవాన్లు నరేందర్, సురేష్, రాములు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి పి కార్తీక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

• మహిళల రక్షణకు చట్టాలు మరింత కఠినతరం చేయాలి..

హిమాయత్‌నగర్: మహిళలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సాధికారత సాధ్యమవుతుందని సినీ నటుడు సుమన్, బాప్టిస్ట్ చర్చి అప్పిలియేట్ పాస్టర్ ఎస్తేర్ ప్రియాంక గొల్లపల్లి, హిమాయత్‌నగర్ కార్పొరేటర్ జి. మహాలక్ష్మి అభిప్రాయపడ్డారు. నారాయణగూడలోని బాప్టిస్ట్ చర్చిలో అంతర్జాతీయ మహిళా వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా నటుడు సుమన్ హాజరై మాట్లాడుతూ డాక్టర్ కావాలనుకున్న కోరిక ఉన్నప్పటికీ అనుకోకుండా యాక్టర్ అయ్యానని ఇది నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. మహిళలు స్వేచ్ఛగా జీవించే వాతారణం కల్పించి వారి రక్షణకు చట్టాలు మరింత కఠినతరం చే యాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీపీఏ అధ్యక్షుడు బిషప్ కె. తిమోతీ, ప్రధాన కార్యదర్శి గోనే సోల మన్ రాజ్, మహిళా కమిటీ ఇన్‌చార్జి సి.హేమలత, ప్రతినిధి షాలిని డానికల్ తదితరులు పాల్గొన్నారు.

• సమాజాభివృద్ధిలో స్త్రీ పాత్ర కీలకం

ఖైరతాబాద్: సమాజాభివృద్ధిలో స్త్రీ పాత్ర ఎంతో కీలకమని కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వ శాఖ ఆధీనంలోని నెహ్రూ యువ కేంద్ర హైదరాబాద్ జిల్లా యువజన అధికారి కుష్బూ కుమారి అన్నారు. ప్రేమ్‌నగర్‌లోని అంబేద్కర్ భవన్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జాతీయ యువజన అవార్డు గ్రహీత కె. భగవాన్ దాస్ నేతృత్వంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కుష్బూ గుప్తా మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతూ ముందుకు సాగుతున్నారన్నారు. సమాజంలో మహిళలకు సమాన గౌరవం దక్కాలని, ప్రతి సామాజిక సేవల్లో వారిని ప్రోత్సహించాలన్నారు. అనంతరం సమాజ సేవ చేస్తున్న పలువురు మహిళలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి. చంద్రకళ, ఈ. సునీత, శారద తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫ్యాషన్ షో నిర్వహిస్తున్న మణికొండ మహిళామణులు

• మహిళలపై జరుగుతున్న దాడులను నివారించాలి

శంషాబాద్ రూరల్: మహిళలపై జరుగుతున్న దాడులను నివారించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ డిమాండ్ చేశారు. శనివారం శంషాబాద్ మండలంలోని మధ్యాహ్న భోజన మహిళా కార్మికులతో కలిసి అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను నివారించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మధ్యా హ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షుడు గణేష్,జయమ్మ, భారతమ్మ పలువురు మహిళలు పాల్గొన్నారు.

నార్సింగ్ మున్సిపాలిటీలో ..పారిశుద్ధ్య కార్మికులు

వెంగళరావునగర్ :కేక్ కట్ చేస్తున్న రవిశేఖర్ రెడ్డి

జూబ్లీహిల్స్: మహిళా ఉపాధ్యాయురాలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మహిళలను సన్మానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లిలో మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

నారాయణగూడలోని బాప్టిస్ట్ చర్చిలో సినీ నటుడు సుమన్‌కు సత్కారం చేస్తున్న చర్చి ప్రతినిధులు

విద్యార్థుల తల్లులకు సన్మానం చేస్తున్న దృశ్యం

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో కుష్బూ గుప్తా తదితరులు

పారిశుద్ధ్య మహిళలను సన్మానిస్తున్న దృశ్యం

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసిన కార్పొరేటర్ దేదీప్య

మహిళలను సన్మానిస్తున్న సీఐటీయూ జిల్లా నాయకుడు నీరటి మల్లేష్, తదితరులు

నిమ్స్ దవాఖానలో ఐద్వా మహిళా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకురాలు ఊర్మిళ, రాధిక, నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ సహాయ కార్యదర్శి వెంకటేశ్, శ్రీనివాస్, నరసింహ తదితరులు పాల్గొన్నారు. ఖైరతాబాద్

ది ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ ఇండియా తెలంగాణ స్టేట్ సెంటర్ ఆధ్వర్యంలో ఖైరతాబాద్‌లోని విశ్వేశ్వరయ్య భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీఎన్నార్ వీజేఈటీ ఇంగ్లిష్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ వైవీ సుధాదేవిని ఐఈఐ చైర్మన్ వెంకటసుబ్బయ్య, సహాయ కార్యదర్శి కె.అరుణతో కలిసి సత్కరించారు. -ఖైరతాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పంజాగుట్ట వెంకటరమణ కాలనీలో డాక్టర్ ఎల్వీ ప్రసాద్ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. డయాబెటాలజిస్ట్ డాక్టర్ జి.సత్యనారాయణ, పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ దీప, దంత వైద్య నిపుణులు డాక్టర్ ఎస్ రవీంద్రర్‌రెడ్డి పరీక్ష నిర్వహించి, మందులను సూచించారు. ఖైరతాబాద్, మార్చి 8 :

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో...అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ దర్శకురాలు నందిని రెడ్డిని ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షురాలు సి. వనజ, సహాయ కార్యదర్శి చిల్కూరి హరిప్రసాద్, కార్యవర్గ సభ్యులు ఎ. పద్మావతి, ఎం. రమాదేవి, వి. బాపురావు, బి. గోపరాజు, తీగుళ్ల శ్రీనివాస్ మొక్క అందజేసి సత్కరించారు. అనంతరం నందిని రెడ్డి తాను దర్శకురాలు కావడానికి ఎదురైన సవాళ్లు, విజయాలను ప్రెస్ క్లబ్ కార్యవర్గంతో పంచుకున్నారు. - ఖైరతాబాద్, మార్చి 8:

పార్కు స్థలాన్ని కాపాడాలి

భవానీనగర్ కాలనీలో పార్కు స్థలాన్ని కాపాడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

బండ్లగూడ, మార్చి 8: బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని భవానీ నగర్ కాలనీలో పార్కు స్థలాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేస్తున్నారని దానిని కాపాడి కాలనీ అసోసియేషన్ వారికి అందజేసేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతునారు. శనివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవానీనగర్ కాలనీలో నాడు వెంచర్ చేసిన నప్పుడు పార్కు నిర్మాణం , కమ్యూనిటీ హాల్ నిర్మాణం, వాటర్ ట్యాంక్ నిర్మాణాల కోసం స్థలాలను వదిలివేయడం జరిగిందన్నారు. ఇటీవల ఓ వ్యక్తి నకిలీ పాత్రలను సృష్టించి పార్కు స్థలాన్ని అమ్మేశారన్నారు. దీంతో తమ కాలనీకి పార్కు స్థలం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చర్యలు తీసుకొని నకిలీ పాత్రలు సృష్టించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి పార్కు స్థలాన్ని కాపాడాలన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవాలి

రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ రాజేందర్‌గౌడ్

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 8: విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంద ని రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ సీఐ రాజేందర్‌గౌడ్ తెలిపారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బాబుల్‌రెడ్డినగర్‌లోని శ్రీ మేధా హైస్కూల్‌లో రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్‌తో కలిసి సీఐ ఉచితంగా హెల్మెట్లను అందజేశారు.

అనంతరం మాట్లాడుతూ పాఠశాలలలోనే విద్యార్థులకు ఇలాంటి అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సోమ శ్రీనివాస్, డైరెక్టర్ భీంరెడ్డి, ప్రిన్సిపాల్ రాజు, ట్రాక్స్ సొసైటీ ప్రాజెక్టు హెడ్ రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

SRI SAI GANAPATHI RICE DEPOT
Telangana Sona - 1 Bag
(RNR 15048 (Low GI) 26 Kgs
Toor Dall - 1Kg
Sugar - 1Kg
Chakki Atta - 1Kg
Sunflower Oil - 1ltr
13th Anniversary Offer for Rs.1650/-
Contact Nos:
040-23540203 / 8686040203
9348123654 / 9348123251
8-3-228, Shop Nos:3C& 3D, Srinivasa Village Complex, Sunder Bagh, Opp. Metro Piller No. C1513, Yousufguda, Hyderabad - 500 045

వివాహానికి ఆర్థిక సహాయం అందజేత

శంషాబాద్ రూరల్, మార్చి 8 : పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందజేసినట్లు పిల్లోనిగూడ గ్రామ నాయకుడు జుర్కి రమేష్– సంకీర్తన దంపతులు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని పిల్లోనిగూడ గ్రామానికి చెందిన పాసుగంటి ఈశ్వర్– యాదమ్మ కూతురు వివాహం ఆదివారం జరగనుంది. వారికి తన వంతు సాయంగా దుస్తులు, వెండి వస్తువులు అందజేశామన్నారు.

పిల్లోనిగూడ గ్రామంలో పేదింటి ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక సాయం అందజేస్తున్న జుర్కి – రమేష్ దంపతులు

యజమాని నిర్లక్ష్యంతో.. కుక్కకాట్లు

బంజారా హిల్స్, మార్చి 8: యజమాని నిర్లక్ష్యంతో పక్కింట్లో నివాసం ఉంటున్న పిల్లలను పెంపుడు కుక్క కరిచిన ఘటనపై జూబ్లీహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే యూసుఫ్‌గూడ శ్రీకృష్ణ నగర్‌లో నివాసం ఉంటున్న సురేందర్ రావు అనే వ్యక్తి ఇంట్లో ఒక పెంపుడు కుక్క ఉంది. దాన్ని కట్టేయకుండా రోడ్డు మీదకు వెళ్లడంతో మూడు రోజుల్లో పక్కింట్లో ఉన్న ఇద్దరు పిల్లలను కరిచింది. దీంతో ఇద్దరు పిల్లలు అనారోగ్యానికి గురయ్యారు. ఎన్నిసార్లు చెప్పినా యజమాని వినిపించుకోక పోవడంతో పాటు బెదిరింపులకు గురిచేస్తున్నారు. ఈ మేరకు తన పిల్లల్ని కుక్క కరవడానికి కారణం అయిన సురేందర్ రావు మీద చర్యలు తీసుకోవాలని బాధితురాలు జ్యోతి జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు బీ ఎన్ ఎస్ 291, 125 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బస్సులో ప్రయాణికుల్లా వచ్చి..

ఖైరతాబాద్, మార్చి 8 : బస్సులో ప్రయాణికుల్లా వచ్చి ఓరోగి మెడలో బంగారు గొలుసును కొట్టేశారు. పంజాగుట్ట పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఏపీ రాష్ట్రంలోని పాలకొల్లుకు చెందిన వసంతాల సత్యనారాయణ (54)కు 2011లో నిమ్స్‌లో బైపాస్ సర్జరీ జరిగింది. అప్పటి నుంచి తరచూ నిమ్స్ దవాఖానకు వైద్య పరీక్షల కోసం వస్తుంటాడు. అతడి బంధువులు నివాసం ఉండే కూకట్‌పల్లిలోని ఎల్లమ్మ బండ వద్ద కోటి వైపునకు వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కాడు. ఎర్రగడ్డ స్టేజీ వద్ద నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు సైతం అదే బస్సు ఎక్కి సత్యనారాయణను అనుసరించారు. అతడిని చుట్టు ముట్టి ముందుకు తోసేశారు. నిమ్స్ స్టేజీ వద్ద బస్సు దిగగా, బాధితుడి మెడలో బంగారు గొలుసు కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కార్మికుల హామీలను అమలు చేయాలి

హిమాయత్ నగర్ , మార్చి 8: రాష్ట్రంలో కార్మికవర్గానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ. యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్ లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని చెప్పి విస్మరించిందని ఆరోపించారు. కార్మికుల సంక్షేమ బోర్డు పూర్తిస్థాయిల్లో పనిచేయక పోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే కేంద్రం పాలన చేస్తుందే తప్ప కార్మికులకు ఎలాంటి మేలు చేయడం లేదని విమర్శించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నర్సింహ, ఉపా ధ్యక్షులు పి.ప్రేంపావని, కె. యేసు రత్నం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం..

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 8: కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతూ వారి సమస్యల పరిష్కారంలో సీఐటీయూ ముందుంటుందని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. శనివారం కాటేదాన్‌లోని డంపింగ్ యార్డులో హెచ్ఐఎంఎస్‌డబ్ల్యూ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలడుగు భాస్కర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ సంస్థలో పని చేస్తున్న కార్మికులందరి శ్రేయస్సు కోసం నిరంతరం ముందుండి పని చేస్తున్న సంఘం సీఐటీయూ అన్నారు. సంఘం ఎన్నికలు ఈ నెల 12న జరగనున్నాయన్నారు. ఎన్నికల్లో సీఐటీయూ ఉద్యోగ భద్రత కార్మికుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తుందన్నారు. కార్మికుల పక్షాన నిజాయితీగా పోరాడి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు గుర్తు చేశారు. నక్షత్రం గుర్తుపై కార్మికులంతా ఓటు వేసి అభ్యర్థిని గెలిపించాలన్నారు. బీజేపీ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికుల జీవితాలను అంధకారంలోకి నెట్టివేసిందన్నారు. . ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.చంద్రశేఖర్, గ్రేటర్ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి శ్రావణ్‌కుమార్, హైదరాబాద్ డంపింగ్ అండ్ యూనియన్ కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొనారు.

25న కన్హా శాంతివనం ఆధ్యాత్మిక క్రతువులు

ఖైరతాబాద్: గోల్డెన్ అవతార్ యూనివర్సల్ చైతన్య మహాప్రభు మహాభారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తూరు మండలం చేగూర్ గ్రామంలోని కన్హా శాంతి వనంలో ఈ నెల 25 నుంచి ఆధ్యాత్మిక క్రతువులు నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఏబీ చైతన్య దాస్ శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన తెలిపారు.

IN THE HON'BLE COURT OF PRL DIST JUDGE-CUM-FAMILY COURT MEDCHAL-MALKAJGIRI DIST, AT: MALKAJGIRI.
FCOP NO. 991 OF 2024
Between:
Mungara Chandra Sekhara Aditya ...Petitioner
And
Siri Sammy @ Meenakshi ...Respondent
To
Siri Sammy @ Meenakshi, W/o. Mungara Chandra Sekhara Aditya and D/o. Molaka Naga Bhushanam, Aged About 25 yrs., Occ: Pvt. Employee, R/o. 8-3-675/1, 4th Floor, Fribzi Residency, Yellareddyguda, Khairatabad, Sri Nagar Colony, Hyderabad.
NOTICE TO THE RESPONDENT
Whereas the above Named Petitioner has filed Divorce Petition under section 13(1)(i-a) of Hindu Marriage Act., 1955 vide FCOP.No. 991 of 2024 before The Hon'ble Court of Prl. Dist. Judge-Cum-Family Court, Medchal-Malkajgiri Dist. at: Malkajgiri against youe and it is posted on 01-04-2025 for your appearance.
You are hereby directed to take Notice and appear before the Court on 01-04-2025 at 10.30 in person failure to which the petition will be heard and decided in your absence.
By the orders of the hounorable Court of The Prl. Dist. Judge-Cum-Family Court Medchal-Malkajgiri Dist. at: Malkajgiri.
Advocate for the Petitioner
BODDU NARSAIAH, B.Com,LLB
Advocate
H.No. 8-2-44/3 Madhura Colony, Ward No. 1, Rampalli, Keesara (M), Medchal-Malkajgiri District, Pin Code-501 302.